# అట్టహాసంగా ప్రారంభమైన......,






టిఎల్ పురం పంచాయితీ అభివృద్ధిప్రణాళిక గ్రామసభ.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 21:** మండల పరిధి తూర్పు లక్ష్మీపురం గ్రామాపంచాయితీ అభివృద్ధి ప్రణాళిక 2025–26 గ్రామసభ అట్టహాసంగా మంగళవారం ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి సత్య రాణి నాగ భార్గవి అధ్యక్షతన నిర్వహించిన సభకు ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో ఎంపీపీ మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తో గ్రామాల్లో సాక్షాత్కారం కావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా నిర్వీర్యమైన పంచాయతీలను సుసంపన్నం చేసిన ఘనత ఎన్ డి ఏ కూటమిదే నన్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో నాయకులు తమ గ్రామ అభివృద్ధి ప్రణాళిక రచించడం గొప్ప మార్పు అన్నారు. ఈ సదావకాశాన్ని ప్రతి గ్రామపంచాయతీ సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని మౌలిక వసతుల కొరత లేని, ప్రజా సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం వలన రాష్ట్రంలో రోడ్లు, మౌలిక వసతులు కల్పన, మురుగు కాలువల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది అన్నారు.

ఈ సభలో మండల అభివృద్ధి అధికారి సూర్యనారాయణ , మండల పి ఆర్ ఏ ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మండల వైద్యాధికారి సరస్వతి ఏపీఎం వెలుగు, ఇతర మండల స్థాయి అధికారులు ఈ గ్రామ సభలో తూర్పు లక్ష్మీపురం గ్రామ అభివృద్ధి ప్రణాళిక లో ఆయా శాఖల ప్రగతిని గ్రామసభకు తెలియజేశారు. జీపీడీపీ గ్రామ సభలో సంకల్పం గా ఆరోగ్యవంతమైన గ్రామం ను ఎంపిక చేశారు. అలాగే పంచాయతీ రిసోర్స్ మ్యాపింగ్ వేసారు. ఈ గ్రామ సభలో ఎం.పి.టి.సి ఇజనగిరి శివ ప్రసాద్ , ఉప సర్పంచ్ బూరెల అప్పారావు, గ్రామ పాలకవర్గ సభ్యులు రౌతు శ్రీనివాస్, నైనాలశెట్టి బృహద్ , చందక వీరలక్ష్మి, ముసురుపాము రాంబాబు ,



టి.డి.పి నాయకులు గంగిశెట్టి సత్యనారాయణ , వీరంరెడ్డి తాతబాబు, గ్రామస్థాయి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు (సచివాలయం ఫంక్షనల్ అసిస్టెంట్స్ ), ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్స్, వి వోలు వెలుగు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి కి విరాళం




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 21:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేయించియున్న 11 వ శతాబ్దం నాటి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా భారతదేశం నలు దిక్కుల నుండి భక్తులు తరలివస్తారు. మంగళవారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీకాకుళం నికి చెందిన వారణాసి అనిల్ కుమార్, లావణ్య దంపతులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో జరిగే అన్నదాన పథకానికి 5116 రూ, విరాళంగా అందజేశారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అధికారి ఏ.శ్రీనివాస్ స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## యర్రవరం లో మహిళల కు అవగాహన సదస్సు.






**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 21:** మండల పరిధి యర్రవరం గ్రామలోయం పి యు పి పాఠశాల ఆవరణలో గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక 2025–26 లో భాగంగా మహిళలకు గ్రామ సభ మంగళవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు అధ్యక్షతన జరిగిన మహిళా గ్రామ సభకు టీడీపీ నేతలు బస్వా ప్రసాద్ మైరాల కనకరావు,టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ తోట వెంకటేశ్వరరావు లు హాజరయ్యారు. వి పి ఆర్ పి ప్రణాళిక,మహిళా స్నేహ పూర్వక గ్రామం, బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై ఈ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి వర్మ, విద్యా కమిటీ చైర్మన్ పంపన ప్రసాద్, మహిళా పోలీస్ మెర్సీ, అంజలి, సభ్యులు, ప్రజా ప్రతినిధులు,,సి. సి. వెలుగు సిబ్బంది, , గ్రామ సమైఖ్య సభ్యులు, గ్రామ స్థాయి వివిధ శాఖల అధికారులు, బాలికలు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు అన్యాయం చేస్తే ఊరుకోం

- సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్




**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.21:** పోలవరం నిర్వాసితులను మోసం చేయాలని చూస్తే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోమని పెద్ద ఎత్తున ఉద్యమించి తీరుతామని తక్షణమే నిర్వాసిత గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని రేఖపల్లి గ్రామంలో మంగళవారం పంకు సత్తిబాబు అధ్యక్షతనలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్,కుమార్,మాట్లాడుతూ నేటికీ నిర్వాసితుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని,పూర్తి ఆర్ అండ్ ఆర్,ప్యాకేజీ ఇవ్వకుండా భూ సమస్యలు పరిష్కరించకుండా నేటి వరకు ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ నిర్వాసితులను గందరగోళం గురి చేస్తున్నాయని,అన్నారు. మొదటి కాంటూరు గ్రామాలు వి.ఆర్.పురం మండలంలో 20 అని ఒకసారి మళ్లీ ప్రయారిటీ గ్రామాలను మొదటి కాంటూర్లో చేర్చుతామని వీరందరికీ ఆర్ అండ్ ఆర్,పునరావాసం కల్పిస్తామని చెప్పి గ్రామసభలు నిర్వహించారు. నేటికీ ఆ గ్రామాల పరిస్థితి ఏమిటో తెలియని గందరగోళంలో ప్రజలు ఉన్నారని,తెలిపారు. మొదటి కాంటూర్ లో ఉన్న 20 గ్రామాలకు పూర్తి ఆర్ అండ్ ఆర్, నష్టపరిహారం పునరావాసం ఇప్పటివరకు కల్పించకుండా మళ్లీ యాడ్,చేసిన గ్రామాల ప్రజలకు ఏనాటికి పునరావాసం కల్పిస్తారో తక్షణమే ప్రభుత్వం చెప్పాలని,అన్నారు. 2017 సంవత్సరంలో నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటికి నష్ట పరిహారం ఇవ్వకుండా పునరావాసం కల్పించకుండా కాలయాపన చేయడం నిర్వాసితులను మోసంచేయడం కాదా ?

18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల పరిస్థితి అంధకారంలో ఉన్నదని,ఇప్పటికైనా మొదటి కాంటూరులో ఎన్ని గ్రామాలను చేర్చారో ఖచ్చితంగా ప్రకటించి తక్షణమే కొల్లూరు గొందూరు నుంచి అన్ని గ్రామాలలో పోలవరం నిర్వాసితుల గ్రామసభలు నిర్వహించి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని,డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వాసితులతో ఆందోళన చేస్తామని,ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు సున్నం రాజులు,సోయం చినబాబు,పంకు సత్తిబాబు,తోడం రాజు,కొండారెడ్డి,శ్రీరపు తాతబాబు,కమ్మ చిచ్చు సత్యనారాయణ,పోడియం శ్రీరామ్మూర్తి,గుండిపూడి లక్ష్మణరావు,తుర్రం బాబురావు,కారం సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పంతం ఫౌండేషన్ ద్వారా భాదితులకు 5 లక్షల సహాయం

భాదితులకు చెక్కును అందించిన పంతం సందీప్




**కాకినాడ.పెన్ పవర్ జనవరి 21 :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడిన కాకినాడ రూరల్ కి చెందిన 29 మంది క్షత గాత్రులను గతంలో రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పరామర్శించారు. ఈ సందర్భంలో ఆయన ప్రకటించిన ప్రకారం భాదితులకు మెరుగైన వైద్య ఖర్చుల నిమిత్తం 5 లక్షల రూపాయల చెక్కును పంతం ఫౌండేషన్ ద్వారా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ తనయులు పంతం సందీప్ ద్వారా మెడికవర్ లో ఉన్న బాధితులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 21 :** కాకినాడ ట్రాఫిక్–1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, కాకినాడ 1 టౌన్ లా, ఆర్డర్ ఇన్స్పెక్టర్ ఎం.దుర్గారావు,ట్రాఫిక్ ఆర్ఎస్ఐ ఎస్ఎస్ ఏ వల్లిబాబా కాకినాడ జగన్నాధపురం నందు ఉన్న సామా పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశంతో, ట్రాఫిక్ రూల్స్ పైన, సైబర్ నేరాలు గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు.

**ట్రాఫిక్ రూరల్స్ పై అవగాహనలో భాగంగా:–**

మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించకపోవుట వలన జరుగుతున్న ప్రమాదాలు గురించి, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని. వాహనములను అతి వేగముగా నడపడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి వారికి వివరించడం జరిగినది.

ద్విచక్ర వాహనం నడుపు ప్రతి ఒక్కరు వారి కుటంబ సభ్యులు అందరు విధిగా హెల్మెట్ ధరించి వాహనము నడపాలని, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించటమైనది. ఆటోలలో పరిమితికి మించి ఎక్కువ మంది ఆటో లలో ప్రయాణించరాదని, స్కూల్ ఆటోలలో వెనుకవైపు, ఆటో డ్రైవర్ కి ఇరువైపులా కూర్చోరాదని ,రోడ్లు దాటేటప్పుడు జీబ్రా లైన్స్ చూసుకొని, ఇరువైపులా వచ్చు వాహనాలు గమనిస్తూ రోడ్లు దాటవలెనని, బస్సులలో ఫుట్ పాత్ ప్రయాణం చేయరాదని చెప్పడం జరిగినది. తదుపరి సైబర్ నేరలలో భాగముగా ఆన్లైన్ మోసాలు,ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్ డిజిటల్ అరెస్టు 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## ప్రభల ఉత్సవాలు లో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు:సి.ఐ సిహెచ్.విద్యాసాగర్



**కొత్తపేట, పెన్ పవర్ జనవరి21:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కొత్తపేట మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం రూరల్ సి.ఐ సిహెచ్.విద్యాసాగర్, కొత్తపేట ఎస్ఐ .సురేంద్ర, ఆలమూరు ఎస్సై అశోక్ నియోజకవర్గంలో జరిగిన ప్రబల ఉత్సవాలపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన కొత్తపేట సంక్రాంతి సంబరాలు, అలాగే జనవరి1 సెలబ్రేషన్స్ విషయంలో సుమారుగా 5 లక్షల మంది ప్రజలు ప్రభల తీర్థానికి విచ్చేసి సంతోషంగా వారి వారి కుటుంబాలతో ఉత్సవాలను జరుపుకున్నారని, ఎస్పి, డిఎస్పి ఆదేశాలు అనుసరించి నాతోటి సిబ్బంది సహకారంతో ప్రజలకు తగినట్లుగా మేము వారికి రక్షణ చర్యలు ఏర్పాటు చేసి, ఏ అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని,ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,కూటమి నాయకులు, నాలుగు మండలాల పెద్దలు, ఉత్సవ కమిటీలు మాకు పూర్తిగా సహకారం అందించి, మా కర్తవ్య నిర్వహణలో భాగస్వాములైనారని, నాలుగు మండలాల పెద్దలు, ప్రజలు ఉత్సవాలు నిర్వహించే సమయంలో మాకు సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలయజేస్తూ, రాబోయే రోజులలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ పండుగలు జరిగిన ఆ ఉత్సవాలలో ఏ కార్యక్రమాలు తలపెట్టినా ముందుగా పోలీసు వారికి తెలియజేయాలని, ఏ విధమైన అశ్లీల నృత్యాలు గాని,చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహించకూడదని, అటువంటి కార్యక్రమాలు జరిగినట్లయితే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అటువంటి కార్యక్రమాలు ఎక్కడైనా జరిగితే మాకు ముందుగా సమాచారం అందించాలని ఆయన తెలియజేశారు.

## చంద్రబాబు,కూటమి నాయకుల వల్లే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 21 :** వేలాది మంది తెలుగుప్రజలు కలిసి కట్టుగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందనీ టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్ళినా అతనిపై ఉన్న కేసులు మాఫీ చేసుకోవడానికి తప్ప రాష్ట్ర అభివృద్ధికి గాని విశాఖ ఉక్కుపై కేంద్రంతో మాట్లాడడానికి గాని ప్రయత్నించలేదని నవీన్ అన్నారు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్ళి రాష్ట్ర అభివృధి కి ఈ ఆరు నెలల కాలంలో సుమారు 3 లక్షల కోట్ల రూపాయలు నిధులు సమకూర్చానీ నవీన్, నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందనీ నవీన్ అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు కూటమి నాయకులు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారనీ. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు. నేడు స్టీల్ ప్లాంట్ సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమాన్నారు అలాగే 75 సంవత్సరాల వయసులో కూడా తమ నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిస్టులు పాటుపడడమే కాకుండా దావోస్ వెళ్లి అంత చలి లో కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తేవడానికి కృషి చేస్తున్నందుకు తమకు చాలా గర్వంగా ఉందని ఆయన వెంట యువ నాయకులు తదితరులు కూడా ఉండడం రాష్ట్ర అభివృద్ధిలో వారు కూడా ఎనలేని కృషి చేయడం కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలకు ఎంతో ఆనందదాయకమని జ్యోతుల నవీన్ అన్నారు. ఈ పత్రిక సమావేశంలో రామదేవు సీతయ్యదొర ,పేరాబత్తుల రాజశేఖర్, పోతుల మోహన్రావు, అడబాల ఆంజనేయులు,జిలాని తదితరులు పాల్గొన్నారు.



# విధినిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోం

**సచివాలయ ఉద్యోగులతో ఫిషరీ కాలేజ్ ఆడిటోరియంలో సమీక్ష నిర్వహించిన సోమిరెడ్డి**






**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జనవరి 21:** అమాయకులైన గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముత్తుకూరు మండలంలోని సచివాలయ ఉద్యోగులతో ఫిషరీ కాలేజ్ ఆడిటోరియంలో మంగళవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు కనీస అవసరమైన ఆధార్ కార్డులు లేని స్థితిలో గిరిజనులు ఉండటం బాధాకరం అని, ఒక్కో సచివాలయంలో 11 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు.కనీసం పేదల అవసరాలు తెలుసుకోలేరా అన్నారు. అరత ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోతున్న వారిని గుర్తించలేరా సమాజంలో అత్యంత అమాయకులు, నిరక్షరాస్యులు అయిన గిరిజనులతో పాటు దళితులు, పేదలందరిపై సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలి అని ఈ విషయమై తహసీల్దార్లు, ఎంపీడీఓలకు ఇప్పటికే స్పష్టమైన సూచనలు చేసినట్లు తెలిపారు. పేదలకు ఇళ్ల స్థలాల మంజూరుకు కూడా కృషి చేస్తున్నాం అని, జగనన్న కాలనీల పేరుతో గత ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయి అని. పేదలకు నామమాత్రంగా కొన్ని ప్లాట్లు పంపిణీ చేసి ఎక్కువ శాతం వైసీపీ నేతల గుప్పెట్లో పెట్టుకున్నారు అని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కూడా అత్యంత నాసిరకంగా జరిగాయని కాలనీల్లో స్థలాలు, పేదల ఇళ్ల నిర్మాణం అంశాలపైనా ప్రక్షాళన చేపట్టాం జరుగుతుందన్నారు. ఇకపై పేదలకు 18 అంకణాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని అనర్హుల గుప్పెట్లో ఉన్న స్థలాలను స్వాధీనం చేసుకుని న్యాయంగా, రాజకీయాలకు అతీతంగా పేదలకు పంపిణీ చేస్తామని ఇళ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యతను గిరిజనులకే ఇస్తామని తెలిపారు.

# పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# సామాజిక ఆరోగ్య కేంద్రంగా ముత్తుకూరు పి.హెచ్.సీ



**ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం**



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జనవరి 21:** ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన భవనం, 50 లక్షలతో నిర్మించిన అదనపు భవనాన్ని మంగళవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిఎంహెచ్వో డాక్టర్ సుజాతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైద్య సేవల కోసం పేదలు వినియోగించుకునే పి.హెచ్.సీలు, సీ.హెచ్.సీలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం అన్నారు. పొదలకూరులో డయాలసిస్ సేవలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి అని త్వరలోనే మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభిస్తాం అన్నారు. వెంకటాచలం, పొదలకూరు సి.హెచ్.సీలకు త్వరలో జెనరేటర్లు, ఫ్రీజర్లు, వాషింగ్ మెషీన్లు, ఆర్వో ప్లాంట్లు, కంప్యూటర్లు తదితర సామగ్రి అందజేయబోతున్నట్లు తెలిపారు. పి.హెచ్.సీలకు కూడా ఆర్వో ప్లాంట్లు, ఇతర సామగ్రి కలిపి రూ.1.90 కోట్ల విలువైన వస్తువులను త్వరలోనే ఎస్ ఇ ఐ ఎల్ (సెంబ్ కార్ప్) కంపెనీ అందజేయబోతోంది అని ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్ గ్రేడ్ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం అన్నారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలను అందుబాటులోకి తేవాలని చూస్తున్నాం అన్నారు. స్థానికంగా ఉండే ప్రజలతో పాటు పారిశ్రామికీకరణ నేపథ్యంలో ఈ ప్రాంతానికి వేలాదిగా ప్రజలు వస్తున్న నేపథ్యంలో ముత్తుకూరులో సీ.హెచ్.సీ తప్పనిసరని ప్రసవాలను ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే చేయించుకునేలా గర్భిణులను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు ఏ అవసరం వచ్చినా సమకూర్చేందుకు మేం సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు.


# శ్రీరాముని కళ్యాణం శోభాయాత్రకు పకడ్బందీగా బందోబస్తు : డీఎస్పీ

**కడప, పెన్ పవర్ జనవరి 21:** కడప నగరంలో నేటి ఉదయం నుంచి అయోధ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే శ్రీరాముడి కళ్యాణం శోభాయాత్రకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కడప డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కడప సబ్ డివిజన్ పరిధిలోని 9 మంది సీఐలు 15 మంది ఎస్సైలు 300 మంది పోలీసు సిబ్బందితో పాటు ప్రత్యేక బలగాలను ఈ శోభాయాత్రకు బందోబస్తుగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు యాత్ర ప్రారంభం అయినప్పటి నుండి ముగిసే వరకు ప్రతినిత్యం డ్రోన్ కెమెరా ద్వారా శోభాయాత్రను చిత్రీకరిస్తామని, ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నిర్వాహకులకు ఇప్పుడే తెలిపినట్టు డిఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శోభయాత్రలో ఎవరైనా ఎటువంటి అల్లర్లకు పాల్పడినా, ఎవరినైనా ప్రేరేపించిన ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని, మతపరమైన గొడవలు సృష్టించాలని చూసిన వారిపట్ల చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# నేడు కడపజిల్లాలో పాఠశాలలకు సెలవు !!

**కడప, పెన్ పవర్ జనవరి 21** :శ్రీ రామ మహా శోభా యాత్ర సందర్భంగా ప్రజలు , ప్రజా ప్రతినిధుల మరియు ఉపాధ్యాయుల కోరిక మేరకు మరియు విద్యార్థుల భద్రత దృష్ట్యా రే పటి దినము అనగా 22-01-2025న కడప మండలం లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ యాజమాన్యాల అన్ని పాఠశాలలకు విద్యాశాఖ నుండి స్థానిక సెలవు గా ప్రకటించడం మైనదని ముమ్మడి సుదర్శన్ రెడ్డి తెలియజేశారు.

# కడప శ్రీరాముని శోభాయాత్రకు



**కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి**

**ఆరు లక్షల రూపాయల విరాళం**

**కడప, పెన్ పవర్ జనవరి 21:** ఈనెల 22న అయోధ్య ఐక్యవేదిక తరపున నిర్వహిస్తున్న శ్రీరామ శోభాయాత్ర కళ్యాణోత్సవం నిమిత్తం తన వంతుగా కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఆరు లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ఎమ్మెల్యే గారి తరపున మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంప్రసాద్ రెడ్డి సిటీ కేబుల్ సూర్యనారాయణ కార్పొరేటర్లు సుబ్బారెడ్డి బాలకృష్ణారెడ్డి రాజశేఖర్ రెడ్డి ముమ్మడి సుదర్శన్ రెడ్డి తదితరులు నేతృత్వంలో కోదండ రామాలయం ధర్మకర్త వెంకట్ రెడ్డి గారి చేతికి అందించారు.

# పశు ఆరోగ్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోండి

**ఏ.డి వై.వి .కామేశ్వర రావు**

**కావలి, పెన్ పవర్ జనవరి 21:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను కావలి మండల పరిధిలోని పశు పోషకులు సద్వియోగం చేసుకోవాలని కావలి పశు సంవర్ధక శాఖ ఏ.డి. వై.వి కామేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ కావలి ఏరియా పశు వైద్యశాల పరిధిలోని కావలి ,జలదంకి, మండలాల్లో జనవరి 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జలదంకి మండలంలో మూడు టీములు అలాగే కావలి మండలంలో రెండు టీములు ఈ 11 రోజులపాటు ఉచితంగా పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరాలలో పెద్ద పశువులకు అట్లాగే దూడలకు నట్టల నివారణ ఈ నట్టల నివారణ చేయడం వల్ల పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అట్లాగే రక్తహీనత అనేది తగ్గించబడుతుందని అన్నారు. టీకాలు వేయడం వల్ల దూడల్లో బరువు పెరగటం అనేది పరానా జీవుల వల్ల వచ్చే వ్యాధులు అన్నిటిని కూడా నివారించబడతాయని అన్నారు. అట్లాగే సన్న జీవాలు అయినటువంటి గొర్రెలు మేకలలో ఈత ఈతలకి పుట్టే పిల్లలు ఆరోగ్యంగా పుడతాయని అట్లాగే ఏదకు రాణి చూలు కట్టని మరియు ఇతర గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించబడతాయని అన్నారు. ఎదలో ఉన్న పశువులను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయబడును అని చూడి పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ సూచనలు ఇవ్వబడతాయని అన్నారు. పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి అనేది పెంపొందించబడి వాటి ఆరోగ్యం మెరుగయి అవి మంచి పాల దిగుబడి ఇవ్వటానికి దోహదపడుతుందని కాబట్టి ఈ యొక్క ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



